# పుట్ట మధును ఆశీర్వదిద్దాం

- భారీ మెజార్టీతో గెలిపించుకుందాం..
- మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ



గుండారంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ రాచకొండ లక్ష్మీ , నాయకులు

మంథని, అక్టోబర్ 28: అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే మధన్నను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించుకొని అసెంబ్లీకి పంపిద్దామని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. శనివారం మంథని మున్సిపల్‌లో పలు వార్డుల్లో ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, మనకు అందుబాటులో ఉంటూ.. మన కష్ట సుఖాల్లో పాలు పంచుకునే మంథని నియోజకవర్గ బీఆర్‌ఎస్ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోతో పాటు పుట్ట మధూకర్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు కూడా ప్రతీ ఒక్కరికీ అందుతున్నాయన్నారు. కేసీఆర్ పథకం లేని ఇల్లు.. అభివృద్ధి జరగని ఊరు లేదన్నారు. మనకు సంక్షేమ అమలు కావాలన్నా.. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలన్నా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆరెపెల్లి కుమార్, కౌన్సిలర్లు వీకే రవి, పద్మ, సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మీ తిరుపతి, రమేష్ పటేల్, బండారి శ్రీకాంత్‌లతో పాటు పలువురు ఉన్నారు.

**• ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం..**

కమాన్‌పూర్, అక్టోబర్ 28: మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధిలో శనివారం గడపగడపకు బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోతో పాటు జడ్పీ చైర్మన్ , బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ చేసిన అభివృద్ధి, సేవలను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ రవి, గ్రామశాఖ అధ్యక్షుడు దండే కిషన్,వార్డ్ సభ్యురాలు గుస్కుల సమ్మక్క నాయకులు దండే కనకరత్నం,గాదె సది,పిడుగు అంజి,దామెర సంపత్,దండే ప్రదీప్,ఆకుల తిరుపతి, దాసరి శ్రీనివాస్, దండే రమేష్, పిడుగు గట్టయ్య పవన్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ

మంథని, అక్టోబర్ 28: మంథని పట్టణంలో జరుగుతున్న మిషన్ భగీరథ పనులను శనివారం మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ పరిశీలించారు. ఈసందర్భంగా రోడ్డు పక్కన ఉన్న పైప్ లైన్ మరమ్మతులను ఆమె పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు నీటి కష్టాలు ఉండొద్దని అధికారులు దగ్గరుండి పనులను పూర్తి చేయాలని ఆమె సూచించారు.

## పుట్ట మధునే గెలిపించాలి

మంథని రూరల్, అక్టోబర్ 28: మన ప్రాంతం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ ఆకుల కిరణ్ అన్నారు. శనివారం మండలంలోని రచ్చపల్లి గ్రామంలో ఇంటింటా ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తు ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనవేన శ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీ మిరియాల ప్రసాద్‌రావు, ఉప సర్పంచ్ గుర్రం సదానందం, గ్రామశాఖ అధ్యక్షుడు నల్గొండ లింగయ్య, వార్డు సభ్యులు ఉన్నారు.

## పాత నేరస్తుల బైండోవర్

ముత్తారం అక్టోబర్ 28: మండలంలోని పలు గ్రామాలకు చెందిన పాత నేరస్తులను తహసీల్దార్ పద్మావతి ముందు శనివారం బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ, మండలంలో ఇటీవల జరిగిన దాడుల్లో రెగ్యులర్‌గా గుడుంబా, మద్యం, అమ్ముతూ పట్టుబడ్డ 9 మంది పాత నేరస్తులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామాల్లో గుడుంబా, బెల్టు దుకాణాలలో మద్యం అమ్ముతూ పట్టుబడితే ఎన్నికల కోడ్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రచార కమిటీ చైర్మన్‌గా సెగ్గం రాజేశ్

మంథని రూరల్,అక్టోబర్ 28: మంథని నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ సెగ్గం రాజేష్‌ను నియమిస్తు మంథని నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీరాకేష్‌లు ఉత్వర్వులను జారీ చేశారు. ఈ మేరకు శనివారం సెగ్గం రాజేష్‌కు నియమకపు పత్రాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ గెలుపుకోసం కార్యకర్తలను, నాయకులకు, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటు పార్టీ గెలుపుకోసం పని చేయాలని సూచించారు. తన నియమకానికి సహకరించిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు, భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని రాజేష్ అన్నారు.

## బీసీ అభ్యర్థులను గెలిపించుకుందాం

మంథని, అక్టోబర్ 28: రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను గెలిపించుకునే దిశగా ముందుకు సాగుదామని బీసీ సంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షుడు పిల్లి చంద్రశేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంథని నియోజకవర్గ బీసీ సంఘాల జేఏసీ అధ్యక్షుడిగా పెద్దపల్లి మహదేవును ఏకగ్రీవంగా నియమించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంథని డివిజన్లోని అన్ని బీసీ సంఘాలను ఏర్పరచుకొని బీసీ సంఘాల జేఏసీగా ఏర్పడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో బీసీలను గెలిపించుకునే దిశగా తాము ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. మంథని నియోజక వర్గ బీసీ సంఘాల జేఏసీ అధ్యక్షుడిగా పెద్దపల్లి మహదేవ్, ఉపాధ్యక్షులుగా ఆత్మకూరి స్వామి యాదవ్, పెండ్యాల రామ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా విజయగిరి సమ్మయ్య, కోశాధికారిగా చాట్లపల్లి తిరుపతి, కార్యదర్శులుగా తిరుపతి, పెరుమండ్ల అనిల్ గౌడ్, రెడ్డి శేఖర్ సహాయ కార్యదర్శులుగా పోత వెంకట స్వామి, మంథని రఘువీర ప్రసాద్,ప్రచార కార్యదర్శిగా గొల్లపెల్లి రాయమల్లును నియమించినట్లు ఆయన పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు వాహనం తనిఖీ



పుట్ట మధూకర్ వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

మంథని, అక్టోబర్ 28: మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ వాహన్ని పోలీసులు తనిఖీ చేశారు. శనివారం మంథని పట్టణంలోని గంగాపురి సమీపంలో ప్రధాన రహదారి పై ఎన్నికల ప్రచారానికి వెలుతున్న పుట్ట మధూకర్ వాహన్ని తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఆయన వాహనంతో పాటుగా ఆయన వెంట ఉన్న వాహనాలను సైతం పోలీసులు తనఖీ చేశారు. పోలీసులకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సహరించి వాహనంలో ఉన్న వస్తువులను చూపించారు.

## పోలింగ్ బూత్ పరిశీలన


ముత్తారం అక్టోబర్ 28 : మండలంలోని దర్యాపూర్ గ్రామంలో పోలింగ్ బూత్ సెంటర్‌ను మంథని నోడల్ అధికారి రాంబాబు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నవంబర్ 30 న అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్నామని, అన్ని రకాల సౌకర్యాల కల్పించేందుకు ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పోలింగ్ బూత్ వద్ద లైట్లు, పరిసరాలను, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని అధికారు లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వేణుమాధవ్, సర్పంచ్ గాదం స్రవంతి శ్రీనివాస్, కార్యదర్శి పాల్గొన్నారు.

## పరామర్శ

మంథని రూరల్, అక్టోబర్28: మంథని మండలం నాగారం గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ బూడిద శ్రీనివాస్ తల్లి ఓదమ్మ మృతి చెందగా, ఆమె పార్థివ దేహాన్ని పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ శనివారం సందర్శించి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# సమాజ హితాన్ని కోరేది సాహిత్యం

- జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్
- మహ్మద్ ఖాలిద్ కవితా సంపుటి అద్భుతం..



కవి మహ్మద్ ఖాలిద్‌ను అభినందిస్తున్న పుట్ట మధూకర్

మంథని, అక్టోబర్ 28: సమాజ హితాన్ని కోరేదే సాహిత్యమని, వృత్తి పరంగా ఆటోడ్రైవర్‌గా ఉంటూనే సమాజాన్ని మేలుకొలిపే విధంగా కవిత్వాలు రాయడం అభినందనీయమని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఈ మేరకు మహ్మద్ ఖాలిద్ రచించిన మనమంతా ఒక్కటే అనే పుస్తకాన్ని ఇటీవల ఆవిష్కరించగా అట్టి పుస్తకాన్ని జడ్పీ చైర్మన్‌కు అందించారు. ఈ సందర్భంగా నిత్యం ఆటోడ్రైవింగ్ చేస్తు ప్రజల్లో చైతన్యం తెప్పించే విధంగా కవిత్వాలు రచించడం ఎంతో అద్భుతమన్నారు. ప్రజలకు ఉపయోగపడే మరిన్నీ రచనలు రాయాలని ఆయన ఆకాంక్షించారు.

# బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మండలాధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి

ముత్తారం అక్టోబర్ 28 : మండల కేంద్రంలో వివిధ పార్టీల నుంచి సుమారు 50 మంది బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో ముత్తారం వైస్ ఎంపీపీ సుధాడి రవిందర్‌రావు, ఉప సర్పంచ్ దేవూనూరి సతీశ్ ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. వారికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మంథనిలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తపై ఉందన్నారు. చేరిన వారిలో పెయ్యల నరేష్, అనుము నరేష్, మిరిదొడ్డి వెంకటేష్ తో పాటు 50 మంది కార్యకర్తలు ఉన్నా రు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు అలువోజు రవిందర్, గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు పెయ్య ల అంజి, నాయకులు పెయ్యల భానుచందర్, చీకటి ప్రశాంత్, రాకేష్, అనుము పవన్‌లు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ముత్తారం అక్టోబర్ 28: మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముత్తారం పోలీసులు సూచించారు. మండల కేంద్రంలో ఎస్ఐ మధుసూదన్ రావు ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ బ్యాంకింగ్ వివరాల కోసం అపరిచిత వ్యక్తులు ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటి ఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసిలకు అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించవద్దని తెలిపారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మధునయ్య, సురేందర్, అశోక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.